583) ఛాయానాట

ప॥ తానెరుగడటనే యీ తారుకారుణలెల్లాడు। రానీవే కాదనేనా రమణుని నీడకు ॥

చ॥ తలపు సమ్మతించితే తనువు సమ్మతించును। వలపు గలిగితేనే వాడికె గలుగును।
చలము విడువకున్న సాదించవచ్చు బనులు। పలుకులు మంచివైతే పంతమును మంచిదే ॥

చ॥ తగులు తప్పకుండితే తమకము తప్పదు। తెగువలు పుట్టితేను తెరకువా బుట్టును।
నగవులు నిండితేను నయము దోడన నిండు। తగవులు నిలిపితే తాలిములు నిలుచు ॥

చ॥ చెనకులు మొనపితే సిగ్గులును మొనపును। ననుపులు మిగిలితే నమ్మికలు మిగులును।
యెనసి శ్రీవేంకటేశుడీడకే తావిచ్చేసీ। చనవు సతమైతేనే సరసమూ సతము ॥